

manisakshitelugudaliy@gmail.com

మణి సాక్షి MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ్

జాతీయ తెలుగు | సంచలన దిన పత్రిక

Published from Hyderabad, Mahaboob Nagar, Nalgonda, Karimnagar, Warangal,

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

96184 67971

సంపుటి 03 , సంచిక : 10 , శుక్రవారం . 25 - 09 - 2026 , పేజీలు : 04, వెల : రూ 2/, సర్క్యూలేషన్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్



ఆ యాప్‌ను రద్దు చేయండి..

ఆ భయంకర సాఫ్ట్‌వేర్‌ని రద్దు చేయండి.. ఈసీఐనెట్ యాప్‌పై శశిథరూర్

ఓటరు జాబితాలో కొత్త ఓటర్ల పేర్లను కలపడం, పాత ఓటర్ల పేర్లను తొలగించడం వంటివి చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మెడ చుట్టూ మరో ఉచ్చు బిగుసుకోనుంది. ఎన్నికల సంఘం సాఫ్ట్‌వేర్ ఈసీఐనెట్ యాప్‌ను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎంపీ శశిథరూర్ కోరారు.

ఇంటర్‌నెట్ డెస్క్: ఓటరు జాబితాలో కొత్త ఓటర్ల పేర్లను కలపడం, పాత ఓటర్ల పేర్లను తొలగించడం వంటివి చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మెడ చుట్టూ మరో ఉచ్చు బిగుసుకోనుంది. ఎన్నికల సంఘం సాఫ్ట్‌వేర్ ఈసీఐనెట్ యాప్‌ను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎంపీ శశిథరూర్ కోరారు. కాగా.. ఓటరు జాబితాలను ప్రక్షాళించేందుకు ఆ జాబితాకు సంబంధించిన ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ను ఎన్నికల సంఘం నిరుడు ప్రారంభించిన

దానం కేసులో సుప్రీం తీర్పు పార్టీలన్నింటికీ ఓ గుణపాఠం..

ఫిరాయింపులపై నారాయణ విమర్శలు



దానం వ్యవహారంలో సుప్రీం తీర్పును స్వాగతించిన సీపీఐ నారాయణ ఫిరాయింపులపై అన్ని పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచన బీజేపీ, బీజేపీ సైతం ఫిరాయింపులను ప్రోత్సాహించాలని విమర్శలు ఫిరాయింపుల వల్ల ప్రజాస్వామ్యానికే నష్టమని వ్యాఖ్య ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని కఠినతరం చేయాలని సూచన

దానం నాగేందర్ అనర్హత కేసులో సుప్రీంకోర్టు తీర్పు పార్టీ ఫిరాయింపులపై కీలక సందేశం ఇచ్చిందని సీపీఐ సీనియర్ నేత కె.నారాయణ అన్నారు. దానం నాగేందర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు గురువారం కొట్టివేసిన విషయం తెలిసిందే. తెలంగాణ హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునే అవసరం లేదని స్పష్టం

సీఎం రేవంత్ రెడ్డికి ప్రతిష్టాత్మక పురస్కారం..

'బెస్ట్ పబ్లిక్ సర్వెంట్-2026' అవార్డుకు ఎంపిక



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మక పురస్కారం ఆర్యదాన్ మహమ్మద్-2026కు ఎంపికయ్యారు. ఈ ఏడాది బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డును ఆయన అందుకోనున్నారు. శుక్రవారం కేరళలోని నిలంబూరులో జరిగే కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డికి ఈ అవార్డును నిర్వాహకులు ప్రదానం చేయనున్నారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 24: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మక పురస్కారం ఆర్యదాన్ మహమ్మద్-2026కు ఎంపికయ్యారు. ఈ ఏడాది బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డును ఆయన అందుకోనున్నారు. శుక్రవారం కేరళంలోని నిలంబూరులో జరిగే కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డికి ఈ అవార్డును నిర్వాహకులు ప్రదానం చేయనున్నారు. రేవంత్ రెడ్డి పాలనలో రైతులు, బీసీలు, సామాన్య పౌరుల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకుగాను ఆయనను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకుల జ్యూరీ

తెలుగు రాష్ట్రాల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా మధుకర్..

తెలంగాణ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా దశరథ్

- బీజేపీలో భారీ సంస్థాగత మార్పులు
- ఏపీ, తెలంగాణ సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా మధుకర్ నియామకం
- తెలంగాణ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా దశరథ్ బాధ్యతలు
- ఆంధ్రప్రదేశ్‌తో సహా 5 రాష్ట్రాలకు జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా శివప్రకాశ్
- దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు కొత్త సంస్థాగత ప్రధాన కార్యదర్శుల నియామకం



బీజేపీ తమ సంస్థాగత నిర్మాణంలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు కొత్త సంస్థాగత ప్రధాన కార్యదర్శులు, సంయుక్త ప్రధాన కార్యదర్శులను నియమించింది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు కూడా కొత్త బాధ్యులను కేటాయించింది. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా మధుకర్‌ను నియమించారు. ఆయన హైదరాబాద్ కేంద్రంగా పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తారు. అదేవిధంగా, తెలంగాణ రాష్ట్ర సంయుక్త సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా వరంగల్ కేంద్రంగా పనిచేసేందుకు దశరథ్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ మార్పుల ద్వారా తెలుగు రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంపై అధిష్టానం దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది. జాతీయ స్థాయిలోనూ పలు కీలక నియామకాలు జరిగాయి. జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా శివప్రకాశ్‌ను నియమించగా, ఆయనకు ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గోవా రాష్ట్రాల బాధ్యతలు అప్పగించారు. ఆయన ముంబై కేంద్రంగా పనిచేస్తారు. మరో జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా సౌదాన్ సింగ్‌ను నియమించి, బీహార్, ఝార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ బాధ్యతలను కేటాయించారు. ఇక ఇతర రాష్ట్రాల విషయానికొస్తే..మహారాష్ట్రకు అజయ్ జమ్వాల్, బీహార్‌కు భిఖూభాయ్ దల్సానియా, ఝార్ఖండ్‌కు పవన్ సాయి, గుజరాత్‌కు రత్నాకర్, ఉత్తరాఖండ్‌కు ఫణీంద్రనాథ్ శర్మ, పంజాబ్-చండీగఢ్‌కు మంత్రి శ్రీనివాసులు, ఉత్తరప్రదేశ్‌కు ధరమ్‌పాల్, పశ్చిమ బెంగాల్‌కు అమితాబ్ చక్రవర్తిని రాష్ట్ర సంస్థాగత ప్రధాన

ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కేసులో సుప్రీంకోర్టు తీర్పును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. పార్టీ ఫిరాయింపుల చట్టం ఉల్లంఘనపై సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టు అని అభివర్ణించారు.



హైదరాబాద్, సెప్టెంబర్ 24: ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కేసులో సుప్రీంకోర్టు తీర్పును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. పార్టీ ఫిరాయింపుల చట్టం ఉల్లంఘనపై సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టు అని అభివర్ణించారు. ఇది అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు గుణపాఠమని అన్నారు. పార్టీ ఫిరాయింపునకు పాల్పడిన ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహారంలో సుప్రీంకోర్టు గురువారం స్పందించింది. ఈ నేపథ్యంలో దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. నాడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకుని బీఆర్ఎస్ ప్రభుత్వం చట్ట వ్యతిరేకంగా మంత్రులను చేసిందని.. నేడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేను చేర్చుకుని కాంగ్రెస్ తమ పార్టీ తరపున ఎంపీగా

మహేశ్ గౌడ్, అద్దంకి దయాకర్ లపై పరువునష్టం పిటిషన్లను కోర్టు స్వీకరించింది: హరీశ్ రావు



తాను క్షుద్ర పూజలు చేశానంటూ తప్పుడు ప్రచారం చేశారంటూ హరీశ్ మండిపాటు ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఇలాంటి నిందలు వేస్తున్నారని విమర్శ ఇప్పటి వరకు డిప్యూటీ స్పీకర్ నియామకం చేపట్టకపోవడం దారుణమని వ్యాఖ్య

హైదరాబాద్ గణేశ్ బందోబస్తు విధుల్లో ఎస్సై దుర్మరణం..

నిందితుడి కోసం పోలీసుల గాలింపు



గణేశ్ నిమజ్జన బందోబస్తు విధుల్లో ఎస్సై వెంకన్న మృతి
హైదరాబాద్‌లో గుర్తుతెలియని ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో ఘటన
ప్రమాదం తర్వాత స్వగ్రామానికి వెళ్లగా ఆరోగ్యం క్షీణించి కన్నుమూత
కుటుంబానికి అండగా ఉంటామని పోలీస్ కమిషనర్ సజ్జనార్ హామీ
పరారీలో ఉన్న నిందితుడి కోసం సైఫాబాద్ పోలీసుల గాలింపు

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

మహేశ్ గౌడ్, అద్దంకి దయాకర్ లపై పరువునష్టం పిటిషన్లను కోర్టు స్వీకరించింది: హరీశ్ రావు

తాను క్షుద్ర పూజలు చేశానంటూ తప్పుడు ప్రచారం చేశారంటూ హరీశ్ మండిపాటు ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఇలాంటి నిందలు వేస్తున్నారని విమర్శ ఇప్పటి వరకు డిప్యూటీ స్పీకర్ నియామకం చేపట్టకపోవడం దారుణమని వ్యాఖ్య

తాను క్షుద్ర పూజలు చేశానంటూ తప్పుడు ప్రచారం చేసిన పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌లపై ఆధారాలతో క్రిమినల్ పరువు నష్టం పిటిషన్ దాఖలు చేయగా, కోర్టు విచారణకు స్వీకరించిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తెలిపారు తెలిపారు. ఈ విషయంలో సెప్టెంబర్ 30న తన స్టేట్‌మెంట్ రికార్డు చేసేందుకు కోర్టు అనుమతించిందని వెల్లడించారు. నాంపల్లి కోర్టు వద్ద మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు, ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే తమపై ఈ తరహా నీచమైన నిందలు వేస్తున్నారని హరీశ్ ఆరోపించారు. అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లైనా అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ నియామకం చేపట్టకపోవడం దారుణమని అన్నారు. సభా హక్కుల ఉల్లంఘన నోటీసులను కూడా స్పీకర్ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత వ్యవహారంలో సుప్రీంకోర్టు వెలువరించిన ఆదేశాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెంపపెట్టు లాంటివని అభివర్ణించారు. లోక్‌సభలో రాజ్యాంగ సంరక్షకుడిగా మాట్లాడే రాహుల్ గాంధీ, తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేలతో తక్షణమే రాజీనామాలు చేయించాలని డిమాండ్ చేశారు. ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలను కాపాడేందుకు స్పీకర్ ప్రయత్నించారని, అయితే పార్టీ మారిన ఎమ్మెల్యేలందరికీ సుప్రీంకోర్టు తీర్పుతో అనర్హత వేటు తప్పదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఫిరాయింపు నేతలు రాజీనామాలు చేసి ప్రజా తీర్పును కోరాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కేసులో సుప్రీంకోర్టు తీర్పును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. పార్టీ ఫిరాయింపుల చట్టం ఉల్లంఘనపై సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టు అని అభివర్ణించారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 24: ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కేసులో సుప్రీంకోర్టు తీర్పును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. పార్టీ ఫిరాయింపుల చట్టం ఉల్లంఘనపై సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టు అని అభివర్ణించారు. ఇది అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు గుణపాఠమని అన్నారు. పార్టీ ఫిరాయింపునకు పాల్పడిన ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహారంలో సుప్రీంకోర్టు గురువారం స్పందించింది. ఈ నేపథ్యంలో దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. నాడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకుని బీఆర్ఎస్ ప్రభుత్వం చట్ట వ్యతిరేకంగా మంత్రులను చేసిందని.. నేడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేను చేర్చుకుని కాంగ్రెస్ తమ పార్టీ తరపున ఎంపీగా పోటీ చేయించిందని గుర్తు చేశారు. త్వరలో జరగనున్న ఖైరతాబాద్ ఉప ఎన్నికలో.. రెండు ఫిరాయింపు పార్టీలకు ప్రజలు బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఉప ఎన్నికలో బీజేపీ ఘనవిజయం ఖాయమని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు.

దానం నాగేందర్ పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేయడంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యం అవుతుందని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్ బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి.. 2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారని తెలిపారు. దీనిపై తెలంగాణ హైకోర్టును బీజేపీ ఆశ్రయిస్తే.. 2024 ఏప్రిల్ 23 నుంచి ఆయనను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటించిందని.. దీన్ని సుప్రీంకోర్టు తాజాగా సమర్థించిందని అన్నారు. ఈ తీర్పు ఒక్క కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అంశం మాత్రమే కాదని.. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చట్టవ్యతిరేకంగా అనుసరిస్తున్న పార్టీ ఫిరాయింపుల రాజకీయాలకు ఇది ఓ గుణపాఠమని పేర్కొన్నారు.

హైదరాబాద్ గణేశ్ బందోబస్తు విధుల్లో ఎస్సై దుర్మరణం.. నిందితుడి కోసం పోలీసుల గాలింపు

భాగ్యనగర గణేశ్ నిమజ్జన బందోబస్తు విధుల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. హైదరాబాద్‌లో గుర్తుతెలియని వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడిన ఓ సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) చికిత్స పొందుతూ మృతిచెందారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టూటౌన్ ఠాణాలో ఎస్సైగా పనిచేస్తున్న కె. వెంకన్న (57) ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయారు. వరంగల్ జిల్లాకు చెందిన ఆయన, గణేశ్ నిమజ్జన బందోబస్తు కోసం ప్రత్యేకంగా హైదరాబాద్‌కు వచ్చారు. వివరాల్లోకి వెళితే, ఎన్టీఆర్ గార్డెన్ ఫుట్‌ఓవర్ బ్రిడ్జి వద్ద ఎస్సై వెంకన్నకు విధులు కేటాయించారు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు 2 గంటల సమయంలో, సచివాలయం వైపు నుంచి అంబేద్కర్ విగ్రహం వైపు వేగంగా, నిర్లక్ష్యంగా వస్తున్న ఓ ద్విచక్ర వాహనదారుడు వెంకన్నను బలంగా ఢీకొట్టాడు. ఈ ఘటనలో ఎస్సై రోడ్డుపై పడిపోగా తల, కుడి మోకాలు, కుడి చేతికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి కారణమైన వ్యక్తి వాహనంతో సహా అక్కడి నుంచి పరారయ్యాడు. ప్రమాదం అనంతరం, వెంకన్నను లక్డీకాపూల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. కాస్త కోలుకున్న తర్వాత ఆయన సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఘటనపై ఫిర్యాదు చేసి, అనంతరం తన స్వగ్రామమైన కిష్టాపురానికి బయలుదేరారు. అయితే, గ్రామానికి చేరుకున్నాక మధ్యాహ్నం తర్వాత ఆయన ఆరోగ్యం ఒక్కసారిగా క్షీణించింది. కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించగా, తలలో తీవ్ర రక్తస్రావం జరిగినట్లు వైద్యులు నిర్ధారించారు. అక్కడ చికిత్స పొందుతూ వెంకన్న కన్నుమూశారు. ఈ ఘటనపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి, పరారీలో ఉన్న నిందితుడి కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. ఎస్సై మృతిపై సీపీ సజ్జనార్ తీవ్ర విచారం ఎస్సై వెంకన్న మృతి పట్ల హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. "గణేశ్ నిమజ్జన బందోబస్తులో భాగంగా విధి నిర్వహణలో ఉన్న వెంకన్నగారు గుర్తుతెలియని వాహనం ఢీకొని మరణించడం అత్యంత బాధాకరం, దురదృష్టకరం. ప్రజల భద్రత కోసం పనిచేస్తూ ఆయన ప్రాణాలు కోల్పోవడం తెలంగాణ పోలీసు శాఖకు తీరని లోటు" అని అన్నారు. ఈ విషాద సమయంలో వెంకన్న కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన కమిషనర్, ఆ కుటుంబానికి శాఖాపరంగా అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ ఘాతుకానికి పాల్పడిన నిందితుడిని త్వరలోనే పట్టుకొని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

ఆ భయంకర సాఫ్ట్‌వేర్‌ని రద్దు చేయండి.. ఈసీఐనెట్ యాప్‌పై శశిథరూర్

ఇంటర్‌నెట్ డెస్క్: ఓటరు జాబితాలో కొత్త ఓటర్ల పేర్లను కలపడం, పాత ఓటర్ల పేర్లను తొలగించడం వంటివి చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మెడ చుట్టూ మరో ఉచ్చు బిగుసుకోనుంది. ఎన్నికల సంఘం సాఫ్ట్‌వేర్ ఈసీఐనెట్ యాప్‌ను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎంపీ శశిథరూర్ కోరారు. కాగా.. ఓటరు జాబితాలను ప్రక్షాళించేందుకు ఆ జాబితాకు సంబంధించిన ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ను ఎన్నికల సంఘం నిరుడు ప్రారంభించిన విషయం తెలిసిందే. తర్వాత ఈ ఏడాది జనవరిలో ఈసీఐనెట్ అనే యాప్‌ను ఎన్నికల సంఘం ప్రారంభించింది. ఈసీఐనెట్ యాప్ ద్వారా ఓటర్లు తమ వివరాలను సమర్పించి అప్‌డేట్ చేసుకోవాలని ఈసీ సూచించింది. దీంతో ఓటర్లు ఆ యాప్ ద్వారా తమ వివరాలు సమర్పించారు. ఓటర్ల వివరాలను ప్రాసెస్ చేయడానికి ఆ యాప్‌ను అధికారులు ఉపయోగించారు. అయితే, నిరుడు నవంబరులో బిహార్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఈ యాప్‌కు సంబంధించిన బీటా వర్షన్‌ను అధికారులు పరీక్షించారు. అలాగే, పోర్టల్‌ను కూడా ఉపయోగించారు.ఇదిలా ఉండగా.. ఈసీఐనెట్‌ను కేంద్రీకృతం చేయడంపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి అభ్యంతరం వ్యక్తం చేశారని, గోవాలో క్షేత్రస్థాయి అధికారులను తగ్గించడంపైనా ఆ ఇద్దరు కమిషనర్లు హెచ్చరించారని ఓ ప్రముఖ ఆంగ్ల పత్రికలో కథనం ప్రచురితమైంది. అలాగే, గోవాలో వివిధ ప్రభుత్వ పథకాలకు అర్హతను నిర్ధారించడానికి ఓటరు జాబితానే కీలకం. అలాంటి కీలక ఓటరు జాబితాలో పేరు లేకపోవడమంటే చాలా ప్రభుత్వ పథకాలు కోల్పోవాల్సి వస్తుందని ఓటర్లలో ఆందోళన నెలకొంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభ్యంకాని డయాలిసిస్, యాంజియోప్లాస్టీ, ఓపెన్ హార్ట్ సర్జరీ, ట్రాన్స్‌ప్లాంట్లు, కీమోథెరపీ వంటి సూపర్ స్పెషాలిటీ చికిత్సకు నిధులు సమకూర్చే 'గోవా మెడిక్లెయిమ్ స్కీమ్' ఈ రాష్ట్ర ఓటర్లకు మాత్రమే అందుబాటులో ఉందని ఆ కథనం తెలిపింది. సర్ కింద తుది ఓటరు జాబితాను ప్రచురించడానికి నాలుగు రోజుల ముందు గోవా చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్.. ఢిల్లీలోని ఎన్నికల సంఘానికి లేఖ రాశారని, అలా లేఖ రాయడం ఏడు రోజుల్లో అది ఎనిమిదో సారని కథనం వివరించింది. 'సుప్రీంకోర్టు సూచించిన ప్రక్రియ ద్వారా గోవా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు (ఈఆర్ఓలు) అర్హులను నిర్ధారించారు. 97 మందితో కూడిన అర్హుల జాబితాను తయారు చేశారు. ఓటరు జాబితా నుంచి వారిని తొలగించాలని అంతకుముందు తీసుకున్న నిర్ణయాలను వెనక్కి తీసుకోవాల్సి ఉంది.

తెలుగు రాష్ట్రాల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా మధుకర్.. తెలంగాణ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా దశరథ్

బీజేపీ తమ సంస్థాగత నిర్మాణంలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు కొత్త సంస్థాగత ప్రధాన కార్యదర్శులు, సంయుక్త ప్రధాన కార్యదర్శులను నియమించింది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు కూడా కొత్త బాధ్యులను కేటాయించింది. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా మధుకర్‌ను నియమించారు. ఆయన హైదరాబాద్ కేంద్రంగా పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తారు. అదేవిధంగా, తెలంగాణ రాష్ట్ర సంయుక్త సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా వరంగల్ కేంద్రంగా పనిచేసేందుకు దశరథ్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ మార్పుల ద్వారా తెలుగు రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంపై అధిష్టానం దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది. జాతీయ స్థాయిలోనూ పలు కీలక నియామకాలు జరిగాయి. జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా శివప్రకాశ్‌ను నియమించగా, ఆయనకు ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గోవా రాష్ట్రాల బాధ్యతలు అప్పగించారు. ఆయన ముంబై కేంద్రంగా పనిచేస్తారు. మరో జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా సౌదాన్ సింగ్‌ను నియమించి, బీహార్, ఝార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ బాధ్యతలను కేటాయించారు. ఇక ఇతర రాష్ట్రాల విషయానికొస్తే..

మహారాష్ట్రకు అజయ్ జమ్వాల్, బీహార్‌కు భిఖూభాయ్ దల్సానియా, ఝార్ఖండ్‌కు పవన్ సాయి, గుజరాత్‌కు రత్నాకర్, ఉత్తరాఖండ్‌కు ఫణీంద్రనాథ్ శర్మ, పంజాబ్-చండీగఢ్‌కు మంత్రి శ్రీనివాసులు, ఉత్తరప్రదేశ్‌కు ధరమ్‌పాల్, పశ్చిమ బెంగాల్‌కు అమితాబ్ చక్రవర్తిని రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శులుగా నియమించారు. అసోం, త్రిపుర రాష్ట్రాలకు రవీంద్ర రాజు, హిమాచల్ ప్రదేశ్‌కు సిద్ధార్థన్, ఢిల్లీ-హర్యానాకు పవన్ రాణా, ఛత్తీస్‌గఢ్‌కు కరమ్‌వీర్, మధ్యప్రదేశ్‌కు చంద్రశేఖర్, ఒడిశాకు మానస్ మహంతిని నియమిస్తూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకాలకు సంబంధించిన సర్క్యులర్‌ను పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయ ఇన్‌చార్జ్ తరుణ్ చుగ్ అన్ని రాష్ట్ర శాఖలకు పంపించారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన జైన హరి ప్రసాద్....

లక్షెట్టిపేట (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 25:

లక్షెట్టిపేట పట్టణానికి చెందిన మంచిర్యాల జిల్లా యువజన సంఘం ఉప- అధ్యక్షులు జైన హరి ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర గనులు, కార్మిక శాఖల మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు మంతెన జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట పట్టణ 7వ వార్డు కౌన్సిలర్ రాజేంద్ర ప్రసాద్, 9వ వార్డు కౌన్సిలర్ వడ్డేపల్లి రాయలింగు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సర్దార్ రంజిత్ సింగ్, షేక్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జైన హరి ప్రసాద్‌కు మాట్లాడుతు జగన్ నాయకత్వం లొ వారి తొ కలిసి కాంగ్రెస్ పార్టి బలోపేతానికి కష్టపడుతా అని తెలియజేశారు.



సీఎం రేవంత్ రెడ్డికి ప్రతిష్టాత్మక పురస్కారం.. 'బెస్ట్ పబ్లిక్ సర్వెంట్-2026' అవార్డుకు ఎంపిక

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మక పురస్కారం ఆర్యదాన్ మహమ్మద్-2026కు ఎంపికయ్యారు. ఈ ఏడాది బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డును ఆయన అందుకోనున్నారు. శుక్రవారం కేరళలోని నిలంబూరులో జరిగే కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డికి ఈ అవార్డును నిర్వాహకులు ప్రదానం చేయనున్నారు.హైదరాబాద్, సెప్టెంబర్ 24: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మక పురస్కారం ఆర్యదాన్ మహమ్మద్-2026కు ఎంపికయ్యారు. ఈ ఏడాది బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డును ఆయన అందుకోనున్నారు. శుక్రవారం కేరళలోని నిలంబూరులో జరిగే కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డికి ఈ అవార్డును నిర్వాహకులు ప్రదానం చేయనున్నారు. రేవంత్ రెడ్డి పాలనలో రైతులు, బీసీలు, సామాన్య పౌరుల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకుగాను ఆయనను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకుల జ్యూరీ వెల్లడించింది.

ప్రజాస్వామిక విలువలపై సీఎం రేవంత్ రెడ్డి నిబద్ధతను ఈ సందర్భంగా జ్యూరీ ప్రశంసించింది. ఆర్యదాన్ మహమ్మద్ నాలుగో వర్ధంతి సందర్భంగా రేపు (శుక్రవారం) ఈ పురస్కారాన్ని సీఎం రేవంత్ రెడ్డి అందుకోనున్నారు. కేరళంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన దివంగత సీనియర్ నేత, మాజీ మంత్రి ఆర్యదాన్ మహమ్మద్ స్మారకార్థం ఈ పురస్కారాన్ని ఏర్పాటు చేశారు

దానం కేసులో సుప్రీం తీర్పు పార్టీలన్నింటికీ ఓ గుణపాఠం.. ఫిరాయింపులపై నారాయణ విమర్శలు

దానం వ్యవహారంలో సుప్రీం తీర్పును స్వాగతించిన సీపీఐ నారాయణ ఫిరాయింపులపై అన్ని పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచన

బీజేపీ, బీజేపీ సైతం ఫిరాయింపులను ప్రోత్సాహించాలని విమర్శలు ఫిరాయింపుల వల్ల ప్రజాస్వామ్యానికే నష్టమని వ్యాఖ్య

ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని కఠినతరం చేయాలని సూచన దానం నాగేందర్ అనర్హత కేసులో సుప్రీంకోర్టు తీర్పు పార్టీ ఫిరాయింపులపై కీలక సందేశం ఇచ్చిందని సీపీఐ సీనియర్ నేత కె.నారాయ అన్నారు. దానం నాగేందర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు గురువారం కొట్టివేసిన విషయం తెలిసిందే. తెలంగాణ హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునే అవసరం లేదని స్పష్టం చేసింది. 2023లో బీఆర్ఎస్ టికెట్‌పై ఖైరతాబాద్ నుంచి గెలిచిన నాగేందర్.. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయనపై అనర్హత వేటు పడింది. ఈ తీర్పును ఒక్క దానం నాగేందర్ వ్యవహారానికే పరిమితం చేయకూడదని నారాయణ అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీలు ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న తీరుపై ఆత్మపరిశీలన జరగాలని సూచించారు. తీర్పు వెలువడిన వెంటనే బీజేపీ సంబరాలు చేసుకోవడాన్ని ఆయన తప్పుపట్టారు. దేశంలో, వివిధ రాష్ట్రాల్లో పార్టీ మార్పులను ప్రోత్సహించిన చరిత్ర బీజేపీకి కూడా ఉందని విమర్శించారు. ఇప్పుడు ఫిరాయింపులపై నీతులు చెప్పడం సరికాదని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఎమ్మెల్యేల చేరికలపై బీఆర్ఎస్ విమర్శలు చేస్తోందని నారాయణ పేర్కొన్నారు. అయితే గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకున్న విషయాన్ని కూడా గుర్తు చేశారు. ప్రధాన రాజకీయ పార్టీలు గతంలో చేసిన ఫిరాయింపులపై పరస్పరం ఆరోపణలు చేసుకోవడం కంటే తమ వైఖరిని సమీక్షించుకోవాలని సూచించారు. రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాల వల్ల చివరికి ప్రజాస్వామ్య వ్యవస్థకే నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దానం నాగేందర్ కేసులో వచ్చిన తీర్పు భవిష్యత్ ఫిరాయింపు కేసులకు మార్గదర్శకంగా నిలవాలని నారాయణ ఆకాంక్షించారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలో చేరే ఎమ్మెల్యేలపై వెంటనే అనర్హత వేటు పడేలా ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని మరింత కఠినతరం చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి మార్పులు వస్తేనే పార్టీ మారే రాజకీయాలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు.

22ఏ భూములపై కీలక నిర్ణయం.. రిజిస్ట్రేషన్లకు తెలంగాణ సర్కార్ గ్రీన్ సిగ్నల్

రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఏ కింద నిషేధిత జాబితాలో చేరిన భూముల విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వేలాది మంది ఆస్తి యజమానులకు భారీ ఊరట కల్పించింది. 22ఏ జాబితాలో ఉన్నప్పటికీ... జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ వంటి సంస్థల నుంచి అనుమతులు పొందిన లేఅవుట్లు, భవనాలకు రిజిస్ట్రేషన్లు చేసేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేయగా, అవి తక్షణమే అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది.

సాంకేతిక కారణాలు లేదా రెవెన్యూ వర్గీకరణల వల్ల 22ఏ జాబితాలో చేరినప్పటికీ, చట్టబద్ధమైన ప్రణాళికా సంస్థల నుంచి అనుమతులు ఉంటే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయవచ్చని ప్రభుత్వం తెలిపింది. ఈ నిర్ణయంతో ఇప్పటివరకు రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన ఆస్తుల యజమానులు ఇకపై నేరుగా తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవడమే కాకుండా, ఇతరులకు బదిలీ చేసేందుకు కూడా మార్గం సుగమమైంది. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాల్లోని అనేక హౌసింగ్ కాలనీల నివాసితులకు ఈ నిర్ణయం పెద్ద ఉపశమనం కలిగించనుంది. చాలాకాలంగా స్తంభించిపోయిన స్థిరాస్తి లావాదేవీలు తిరిగి ఊపందుకుంటాయని భావిస్తున్నారు.

ఈ ప్రయోజనం పొందాలనుకునే యజమానులు సంబంధిత పత్రాలతో అధికారులకు దరఖాస్తు చేసుకుని, తమ ఆస్తులపై ఉన్న రిజిస్ట్రేషన్ ఆంక్షలను తొలగించుకోవచ్చని రెవెన్యూ శాఖ సూచించింది.మరోవైపు, 22ఏ భూముల అంశంపై అసెంబ్లీలో జరిగిన చర్చ అనంతరం ప్రభుత్వం ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన ఛైర్‌పర్సన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో రాజీవ్‌గాంధీ హనుమంతు, సందీప్‌కుమార్ ఝా సభ్యులుగా ఉంటారు. ఆయా జిల్లాల కలెక్టర్లు కూడా ఈ కమిటీలో భాగస్వాములుగా ఉంటారు. 22ఏ భూముల విషయంలో జరిగిన అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలపై ఈ కమిటీ విచారణ చేపట్టనుంది. ఈ కమిటీ పరిధి కేవలం 22ఏ అంశానికే పరిమితం కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

ఓల్డ్ బస్టాండ్ వద్ద పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయండి

- డీజీపీకి మాజీ మంత్రి జీవన్ రెడ్డి లేఖ
- పోలీస్ క్వార్టర్స్ స్థలంలో బంక్ కు 2023లోనే టెండర్లు పిలిచినా నేటికీ జాప్యం....

జగిత్యాల, (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 25:



జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ బస్ స్టేషన్ సమీపంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పెట్రోల్, డీజిల్ బంక్ ను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. టి. జీవన్ రెడ్డి రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ కు లేఖ రాశారు. జగిత్యాల పట్టణం నాలుగు వైపులా 4 నుండి 5 కి.మీ వరకు విస్తరించి ఉందని, ప్రస్తుతం న్యూ బస్ స్టేషన్ పరిధిలో మాత్రమే పెట్రోల్ బంకులు ఉన్నాయని లేఖలో పేర్కొన్నారు. దీంతో ఓల్డ్ బస్ స్టేషన్, ధర్మపురి రోడ్, మిషన్ కాంపౌండ్ వాసులు 2 కి.మీ దూరం వెళ్లాల్సి వస్తోందని, దీనివల్ల యావర్ రోడ్డులో ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోందని తెలిపారు.ఓల్డ్ బస్ స్టేషన్ సమీపంలోని పోలీస్ క్వార్టర్స్ స్థలాన్ని తొలగించి, దాని వెస్ట్-సౌత్ కార్నర్ లో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసి వచ్చే ఆదాయాన్ని పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమానికి వినియోగించాలని జిల్లా ఎస్పీ గతంలోనే ప్రతిపాదించారని, 2023లోనే సీల్డ్ టెండర్లు కూడా పిలిచారని గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు బంక్ ఏర్పాటులో జాప్యం జరగడంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే పోలీస్, జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బంకులు స్వచ్ఛతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, అదే తరహాలో జగిత్యాలలో కూడా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బంక్ ఏర్పాటు చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు.కావున ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని రెవెన్యూ, ఐ.ఓ.సి, హెచ్.పి.సి.ఎల్ వంటి ఆయిల్ కంపెనీలతో సమన్వయం చేసి 2026లోనే ఓల్డ్ బస్ స్టేషన్ వద్ద బంక్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు. ఈ లేఖ ప్రతులను ఐజీపీ పీడీఎల్, ఎస్పీ జగిత్యాలకు పంపారు.

ఎయిడ్స్ పై అపోహలు వీడండి - సకాలంలో పరీక్షలుచేయించుకోండి

- జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్....

.

జగిత్యాల, (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 25:



ఎయిడ్స్ పై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించుకోవాలని, సకాలంలో పరీక్షలు చేయించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి డా. శ్రీనివాస్ పిలుపునిచ్చారు.నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (ఎన్ ఎ సి ఓ), తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ గురువారం (టి ఎస్ ఏ సి ఎస్. సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్లె సిద్దులు – జన జాగృతి కళాజాత కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా టీమ్ నెం 2 కళాకారులచే జగిత్యాల వీక్లీ బజార్ లో ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ..హెచ్ఐవి సోకినంత మాత్రాన జీవితం ముగిసినట్లు కాదని, ముందు జాగ్రత్త, అవగాహన చాలా ముఖ్యమన్నారు.హెచ్ఐవి ప్రధానంగా నాలుగు కారణాల వల్ల వ్యాపిస్తుందని, సురక్షితం కాని శృంగారం, కలుషిత రక్తం ఎక్కించడం, కలుషిత సూదులు, సిరంజిల వాడకం, హెచ్ఐవి ఉన్న తల్లి నుండి బిడ్డకు, షేక్ హ్యాండ్ ఇవ్వడం వల్ల, కలిసి భోజనం చేయడం వల్ల, దోమ కుట్టడం వల్ల, ఒకే మరుగుదొడ్డి వాడడం వల్ల హెచ్ఐవి వ్యాపించదని శ్రీనివాస్ స్పష్టం చేశారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ఐసిటీసి సెంటర్లలో హెచ్ఐవి పరీక్షలు పూర్తిగా ఉచితంగా, గోప్యంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఏయిడ్స్ సోకిన వారికి జీవితాంతం ఉచితంగా ఆర్ట్ మందులు ఇస్తున్నామని,ప్రజలు భయపడకుండా ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలనీ సూచించారు.కళాకారులు ఇచ్చిన సందేశాన్ని ప్రతి ఒక్కరూ తమ గ్రామాల్లోకి తీసుకెళ్లాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.
అనంతరం కళాకారులు బుర్రకథ, ఒగ్గుడోలు రూపంలో హెచ్ఐవి నివారణపై పాటలు పాడి ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్లు, టీఎస్ఏసిఎస్ సిబ్బంది, స్థానిక ప్రజలు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డికి 'బెస్ట్ పబ్లిక్ సర్వెంట్' అవార్డు

కేరళకు చెందిన ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ పురస్కారం ప్రజా సంక్షేమ పాలనకు లభించిన జాతీయ గుర్తింపు కరళలోని నిలంబూర్‌లో నేడు అవార్డు ప్రదానోత్సవం
కార్యక్రమానికి హాజరయ్యేందుకు కేరళ వెళ్లిన సీఎంతెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. కేరళకు చెందిన ప్రతిష్ఠాత్మక ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ అందజేస్తున్న 'ఆర్యదాన్ ముహమ్మద్ -- 2026 బెస్ట్ పబ్లిక్ సర్వెంట్' అవార్డుకు ఆయన ఎంపికయ్యారు. తెలంగాణలో ప్రజాస్వామ్య విలువల పట్ల నిబద్ధతతో పాటు రైతులు, వెనుకబడిన వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం ఆయన అమలు చేస్తున్న వినూత్న పథకాలు, దూరదృష్టి గల నాయకత్వాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ వర్కింగ్ చైర్మన్, నిలంబూర్ ఎమ్మెల్యే ఆర్యదాన్ షౌకత్ ప్రకటించారు.
ఈ అవార్డు ప్రదానోత్సవం కేరళలోని నిలంబూర్‌లో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు జరగనుంది. దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత ఆర్యదాన్ ముహమ్మద్ 4వ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అవార్డును స్వీకరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే కేరళ చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సీ. వేణుగోపాల్ స్మారకోపన్యాసం చేయనున్నారు. రూ. లక్ష నగదు బహుమతి, ప్రశంసాపత్రం, జ్ఞాపికను రేవంత్ రెడ్డికి అందజేయనున్నారు.
ఎంపీ బెన్నీ బెహనన్, కేరళ రెవెన్యూ మంత్రి ఏ.పి. అనిల్ కుమార్, ప్రముఖ మేధావి కల్‌పెట్ట నారాయణన్‌లతో కూడిన జ్యూరీ రేవంత్ రెడ్డిని ఈ అవార్డుకు ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. కేరళ రాజకీయాల్లో ఆర్యదాన్ ముహమ్మద్ సీనియర్ నేతగా, 8 సార్లు ఎమ్మెల్యేగా, నాలుగు ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేశారు. కార్మికులు, ప్రజా సంక్షేమం, లౌకికవాద విలువలకు ఆయన ప్రతీకగా నిలిచారు.



మతసామరస్యానికి ప్రతీక.

వేలం పాటలో గణపతి లడ్డు దక్కించుకున్న ముస్లిం యువకుడు....

జగిత్యాల, (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 25;

జగిత్యాల పట్టణంలోని గోవిందు పల్లె టీం సెవెన్ యూత్ గణేష్ మండపం మతసామరస్యానికి వేదికయింది. పది రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న గణపతి చేతిలోని లడ్డును గురువారం మంటప నిర్వాహకులు వేలంవేయగా రూ.
70 వేలకు వేలం పాట పాడి ఒక ముస్లిం యువకుడు గణపతి లడ్డును దక్కించుకొని మతసామరస్యానికి ప్రతీకగా నిలిచాడు. గణేష్ నగర్ కు చెందిన ప్రముఖ గాయకుడు ఎం.డి అభి కుమారుడు మహమ్మద్ ఇషాన్ బాల్యం నుండే వినాయక చవితి నవరాత్రులను తన స్నేహితులతో కలిసి ఘనంగా నిర్వహిస్తుండేవాడు. ముస్లిం మతస్తుడు అయినప్పటికీ కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో గణేష్ నవరాత్రుల సమయంలో భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించడమే కాకుండా ఉపవాస దీక్షను కూడా చేపడుతుండేవాడు. ఈ ఏడు తన మిత్రులతో కలిసి గణేష్ ఉత్సవాలు నిర్వహించడమే కాకుండా వేలం పాటలో గణేష్ లడ్డును రూ. 70 వేలకు దక్కించుకోవడం పట్ల ఇషాన్ ను పలువురు అభినందించారు. కులం, మతం పేర్లతో వైశమ్యాలు చోటు చేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో కులమేదైనా, మతమేదైనా మనమంతా భారతీయులం అనే భావనతో పాటు తన మతాన్ని ఆచరించడంతోపాటు ఇతర మతాలను కూడా గౌరవిస్తాము అనే సందేశాన్ని మహమ్మద్ ఇషాన్ సమాజానికి అందించాడని ఆయన స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



చింతకుంట చెరువులో వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్....

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 25:



జగిత్యాల: వినాయక నవరాత్రుల సందర్భంగా పట్టణ కేంద్రంలోని స్థానిక చింతకుంట చెరువు వద్ద కొనసాగుతున్న గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి నిమజ్జన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించారు.
ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో తీసుకువచ్చిన గణనాథులను చింతకుంట చెరువులో నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా అధికారులు చేపట్టిన ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో సుమారు 700కు పైగా వినాయక విగ్రహాలను ప్రతిష్టించి తొమ్మిది రోజుల పాటు ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారని తెలిపారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా మున్సిపాలిటీ, పోలీస్, విద్యుత్, వైద్యారోగ్య శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేశారని అభినందించారు.
జగిత్యాల నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, పట్టణంలోని ప్రతి వార్డు అభివృద్ధికి రూ.70 లక్షల నుంచి రూ.80 లక్షల వరకు నిధులు కేటాయించి వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.
మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ చింతకుంట చెరువు వద్ద వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ముందస్తు చర్యలు చేపట్టి అవసరమైన సౌకర్యాలు కల్పించామని తెలిపారు. నిమజ్జన ప్రక్రియ సజావుగా జరిగేలా మున్సిపల్ అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి రాబోయే రోజుల్లో పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను పూజించేలా ప్రజలు ముందుకు రావాలని చైర్‌పర్సన్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కో ఆప్షన్ సభ్యులు, పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడి లడ్డూ వేలం పాటలు రూ. 2,500లకుదక్కించుకున్న లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొమ్మన కుమార్..భీమ్ రాజ్ పల్లిలో కన్నులపండువగా వినాయకుడి శోభాయాత్ర....

జగిత్యాల/గొల్లపల్లి: (మణి సాక్షి(న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 25.

జిల్లాలోని గొల్లపల్లిమండలం భీమ్రాజుపల్లి గ్రామంలో రైజింగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథుడి నిమజ్జనోత్సవ వేడుకలు గురువారం అత్యంత వైభవంగా ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు విశేష పూజలు అందుకున్న లంబోదరుడికి గ్రామస్తులు, యువకులు ఘనంగా వీడ్కోలు పలికారు.
ఈ సందర్భంగా నిర్వహించిన గణపతి లడ్డూ వేలంపాట భక్తుల ఉత్సాహం మధ్య హోరాహోరీగా సాగింది. గొల్లపల్లి మండల లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొమ్మన కుమార్ గరిష్ఠంగా రూ. 2,500 వేలం పాడి విశేష పూజలు అందుకున్న పవిత్ర లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. లడ్డూ దక్కించుకున్న ఆయనను రైజింగ్ స్టార్ యూత్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం తీన్మార్ డప్పు చప్పుళ్లు, యువకుల నృత్యాల నడుమ వినాయకుడి శోభాయాత్ర గ్రామంలో కన్నులపండువగా సాగింది. మహిళలు మంగళహారతులతో వీడ్కోలు పలకగా, గ్రామ ఊర చెరువులో విగ్రహాన్ని శాస్త్రోక్తంగా నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొలగాని శ్రీలత గంగా చారి, ఉప సర్పంచ్ బొమ్మన రాజమ్మ, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొమ్మన కుమార్, రైజింగ్ స్టార్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పోషక విలువలు ఉన్న ఆహారాన్ని పిల్లలకి అందించాలి.

- ఐసిడిఎస్ సూపర్ వైజర్ శైలజ...

జగిత్యాల/సారంగాపూర్, (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 25

పోషక విలువలు ఉన్న ఆహారాన్ని పిల్లలకి అందించాలి అని ఐసిడిఎస్ సూపర్ వైజర్ శైలజ అన్నారు. గురువారం ఐ సి డి ఎస్ ధర్మపురి ప్రాజెక్ట్ సారంగాపూర్ సెక్టార్ లోని పెంబట్ల గ్రామం అంగన్వాడీ సెంటర్ 3 లో జాతీయ పోషణ మాహ మాసోస్తవం లో భాగంగా ఐ సి డీ ఎస్ సూపర్వైజర్ శైలజ ఆధ్వర్యంలో గురువారం పోషణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ శైలజ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో అందించేటటువంటి పౌష్టికాహారము, అందులో ఉన్నటువంటి పోషక విలువల గురించి తల్లులకు అవగాహన కల్పించారు. 6 నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లలకు ఇచ్చేటటువంటి బాలామృతం పిల్లల అమృతం లాంటిది,ఆరు నెలలు నిండిన ప్రతి పిల్లవానికి బాలమృతంని ప్రతిరోజు తప్పనిసరిగా తినిపించాలని,అంగన్వాడి సెంటర్లు అందించేటటువంటి సేవలు ప్రతి గర్భిణీలు,బాలింతలు , 0 నుంచి 6 సంవత్సరాల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అ నంతరం 6 నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు టీ హెచ్ ఆర్ పంపిణీ చేసి,పోషకాహార ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు నర్సమ్మ, అనసూయ, మీనా, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



జిల్లాను బాల్య వివాహ రహిత పోక్సో కేసుల్లేని జిల్లాగా మార్చడమే లక్ష్యం: అదనపు కలెక్టర్ రాజా గౌడ్.

జగిత్యాల (మణి సాక్షి) కలెక్టరేట్ న్యూస్ సెప్టెంబర్ 25:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక కలెక్టరేట్ సముదాయ కార్యాలయంలో జిల్లా సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగాల ఆధ్వర్యంలో, జిల్లా సంక్షేమ అధికారి ఆడేపు భాస్కర్. ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్. అధ్యక్షతన బాల్య వివాహాల నిరోధన పోక్సో కేసుల నివారణకై జిల్లా స్థాయి వార్షిక కార్యాచరణ ప్రణాళికపై ప్రత్యేక సమావేశం జరిగింది.అదనపు కలెక్టర్ రాజా గౌడ్. మాట్లాడుతూ, రాష్ట్ర మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆదేశానుసారం, మిషన్ వాత్సల్య కింద 2026-27 సంవత్సరానికి గాను బాల్య వివాహాల నిరోధక చట్టం-2006 పోక్సో చట్టం-2012 ను పటిష్టంగా అమలు చేయడానికి ఈ ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ను రూపొందించారు. ఈ కార్యాచరణ ప్రణాళికను ప్రతి మండలంలో అన్ని గ్రామాలలో నెలవారీ ప్రాతిపదికన పకడ్బందీగా అమలు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.

అన్ని జిల్లా స్థాయి అధికారుల ప్రభుత్వ శాఖల సమన్వయంతో (విద్యాశాఖ, పంచాయతీ రాజ్, రెవెన్యూ, పోలీసు ఆరోగ్య శాఖలు కలిసి పనిచేయాలని సూచించారు. ఈ సమష్టి కృషితో జిల్లాను పూర్తిగా "బాల్య వివాహ రహిత జిల్లాగా" పోక్సో కేసులు లేని జిల్లాగా" అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. "బాల్య వివాహం - బతుకు ఆగం" పేరుతో పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలలో చేర్పించడం, గ్రామ బాలల పరిరక్షణ కమిటీల (వి సి పి సి ఎస్. ద్వారా ఎప్పటికప్పుడు సమీక్షలు జరపడం వంటివి ఈ కార్యాచరణ ప్రణాళికలో ముఖ్యమైన అంశాలు.

ఈ కార్యక్రమానికి జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ గౌడ్ కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి. జిల్లా ఆరోగ్య శాఖా అధికారి డాక్టర్. సుజాత, సి డి పి ఓ లు వేరలక్ష్మి, జయ ప్రద, వాణిశ్రీ పద్మ, డీసీపీఓ. సురేష్, విద్యాశాఖ కో ఆర్డినటర్ మహేష్ అలాగే జిల్లా సంక్షేమ సమితి సభ్యులు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళా సాధికారత విభాగం, సఖి (ఝుఎఫ్ట్రఅ) విభాగం, భరోసా కేంద్ర అధికారులు ఎన్జీవో ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యాం

ఇట్లు

శ్రీ ఆడేపు భాస్కర్

జిల్లా సంక్షేమ అధికారి



తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం 2007, నిబంధనలు 2011, జి.వో 40కి సంబంధించిన పుస్తకాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్...

జగిత్యాల/ వెల్గటూర్ (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 25:



వెల్గటూర్ గ్రామంలోని కోటిలింగాల పుణ్యక్షేత్రంలో ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలు తల్లిదండ్రుల, వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం-2007 పుస్తకం బోర్డుల ఆవిష్కరణ అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం 2007, నిబంధనలు 2011, జి.వో 40కి సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. అలాగే, పోలీస్ స్టేషన్లలో ప్రదర్శించాల్సిన ఈ చట్టానికి సంబంధించిన బోర్డులను కూడా ఆయనఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అదనపు కలెక్టర్ రాజా గౌడ్. ఆర్.డి.ఓ. మధుసూధన్. సంక్షేమ అధికారి భాస్కర్. తదితరులుపాల్గొన్నారు

వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు: అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా ఈ వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా అక్టోబర్ 1వ తేదీన వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. వృద్ధులను గౌరవించడం, వారిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు గుర్తుచేశారు. ఈ చట్టాల గురించి ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు.

మోచి బజార్‌లో స్వస్తిక్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్....

జగిత్యాల: మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 25



జగిత్యాల పట్టణంలోని 40వ వార్డు మోచి బజార్‌లో స్వస్తిక్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు.

ఈ సందర్భంగా జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, భక్తి కార్యక్రమాలతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలను నిర్వహించడం సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. స్వస్తిక్ యూత్ సభ్యులు భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్వస్తిక్ యూత్ సభ్యులు, స్థానికులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

2030 నాటికి పేదరిక నిర్మూలన.. 2033 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

- రాష్ట్ర అభివృద్ధి కార్యాచరణకు వేగం పెంచే దిశగా కీలక నిర్ణయాలు

త్టప్స్ బలోపేతం.. ప్రత్యేక పము ఏర్పాటు

- జిల్లా అభివృద్ధి ప్రణాళికలు, ఏడు సెక్టోరల్ గ్రోత్ ల్యాబ్స్‌కు రూపకల్పన

ప్రభుత్వం-- జి ఎఫ్ ఎస్ టి. భాగస్వామ్యానికి ప్రతిపాదన.....

హైదరాబాద్, (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 25:





తెలంగాణను 2030 నాటికి పేదరిక రహిత రాష్ట్రంగా, 2033 నాటికి దేశంలోనే తొలి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యాచరణకు మరింత వేగం పెంచనుంది. రాష్ట్ర దీర్ఘకాలిక ఆర్థిక, సామాజిక అభివృద్ధి లక్ష్యాలను వేగంగా సాధించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన గురువారం ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఆర్థిక, ప్రణాళిక శాఖల కార్యదర్శులతో పాటు పలువురు ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్‌కు చెందిన జి ఎఫ్ ఎస్ టి. వైస్ చైర్మన్ ఎస్.పీ. టక్కర్‌తో పాటు జి ఎఫ్ ఎస్ టి. ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక, అమలు వ్యవస్థలను మరింత బలోపేతం చేయడం, శాఖల మధ్య సమన్వయాన్ని పెంచడం, అభివృద్ధి ఫలితాలను నిరంతరం పర్యవేక్షించేలా వ్యవస్థలను రూపొందించడంపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

టి డి డి పి ఎస్.కు ప్రత్యేక పి ఎం యు

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికా సంఘం (టి ఎస్ డి పి ఎస్.)ను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ప్రత్యేక ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ (పి ఎం యు.) ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్ర ప్రాధాన్యతా అభివృద్ధి కార్యక్రమాలకు వ్యూహాత్మక ప్రణాళిక రూపొందించడం, వివిధ శాఖల మధ్య సమన్వయం, కార్యక్రమాల అమలు, పర్యవేక్షణ, పురోగతిని వేగవంతం చేయడం వంటి బాధ్యతలను పి ఎం యు. నిర్వహించనుంది.

2030 నాటికి 'జీరో పావర్టీ'

2030 నాటికి తెలంగాణను 'జీరో పావర్టీ' రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక, లక్ష్యిత కార్యక్రమాలను అమలు చేయనున్నారు. పేదరికానికి గురయ్యే కుటుంబాలను గుర్తించి, వారికి అందాల్సిన వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేయడంతో పాటు స్థిరమైన జీవనోపాధి కల్పించే దిశగా చర్యలు చేపట్టనున్నారు. పేదరిక నిర్మూలన కార్యక్రమాల ఫలితాలను కొలిచేందుకు, పర్యవేక్షించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

2033 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ

తెలంగాణను 2033 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు వేగవంతమైన, కేంద్రీకృత అభివృద్ధి వ్యూహాన్ని రూపొందించనున్నారు. రాష్ట్రంలోని బలాలను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు పెట్టుబడులు, ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలు, సమ్మిళిత అభివృద్ధికి కొత్త అవకాశాలను అందిపుచ్చుకునేలా కార్యాచరణ రూపొందించనున్నారు.

రంగాల వారీ నిపుణుల సేవలు

రాష్ట్ర ప్రభుత్వ సంస్థాగత సామర్థ్యాన్ని పెంచేందుకు వివిధ రంగాల్లో ప్రత్యేక పరిజ్ఞానం కలిగిన నిపుణులు, కన్సల్టెంట్ల సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించారు. ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేసేందుకు అవసరమైన సాంకేతిక, వ్యూహాత్మక సహకారాన్ని నిపుణుల ద్వారా పొందనున్నారు.

ప్రభుత్వం-- జి ఎఫ్ ఎస్ టి. భాగస్వామ్యం

వ్యూహాత్మక ప్రణాళిక, డేటా ఆధారిత నిర్ణయాలు, సాంకేతిక పరిజ్ఞానం, నాలెడ్జ్ సపోర్ట్, సామర్థ్య నిర్మాణం, పర్యవేక్షణ, కీలక అభివృద్ధి కార్యక్రమాల వేగవంతమైన అమలుకు తెలంగాణ ప్రభుత్వం-- జి ఎఫ్ ఎస్ టి. మధ్య అవగాహన ఒప్పందం (ఎం ఓ యు) కుదుర్చుకునే ప్రతిపాదనను సిద్ధం చేయాలని నిర్ణయించారు.

జిల్లాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు

రాష్ట్ర స్థాయి అభివృద్ధి లక్ష్యాలను జిల్లాల స్థాయిలో కొలిచే వీలున్న ఫలితాలుగా మార్చేందుకు సమగ్ర జిల్లా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. ఈ ప్రణాళికలకు డేటా ఆధారిత డ్యాష్‌బోర్డులు, స్పష్టమైన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ కే పి ఎల్ ఎస్.కొలిచే వీలున్న ఫలితాలు, బడ్జెట్ అనుసంధానం ఉండేలా చర్యలు తీసుకోనున్నారు.దీంతో జిల్లాల అభివృద్ధి పురోగతిని నిరంతరం పర్యవేక్షించడంతో పాటు లోటుపాట్లను గుర్తించి, అవసరమైన చోట సకాలంలో దిద్దుబాటు చర్యలు చేపట్టే అవకాశం ఉంటుంది.

ఏడు సెక్టోరల్ గ్రోత్ ల్యాబ్స్

ప్రభుత్వ శాఖలు, రంగాల నిపుణులు, పరిశ్రమలు, విద్యా సంస్థలు, అభివృద్ధి సంస్థలు, ఇతర కీలక భాగస్వాములను ఒకే వేదికపైకి తీసుకురావడానికి ఏడు సెక్టోరల్ గ్రోత్ ల్యాబ్స్‌ను ఏర్పాటు చేయనున్నారు.ఈ గ్రోత్ ల్యాబ్స్‌లో ప్రధానంగా పేదరిక నిర్మూలన, మౌలిక వసతులు--లాజిస్టిక్స్, ఆరోగ్యం, పర్యాటకం, పశు సంపద--ఆక్వాకల్చర్, పట్టణీకరణ, అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ అంశాలపై దృష్టి సారించనున్నారు.అభివృద్ధి అవకాశాలను గుర్తించడం, అమలులో ఉన్న అవరోధాలను పరిష్కరించడం, రంగాల వారీ వ్యూహాలను రూపొందించడం, ప్రాధాన్యతలను కాలపరిమితితో కూడిన, కొలిచే వీలున్న కార్యాచరణ ప్రణాళికలుగా మార్చడం గ్రోత్ ల్యాబ్స్ ప్రధాన ఉద్దేశంగా ఉంటుంది.ఫలితాల ఆధారంగా అభివృద్ధి.టి ఎస్ డి పిఎస్ -పి ఎం యు. బలోపేతం, జిల్లా అభివృద్ధి ప్రణాళికలు, ఏడు సెక్టోరల్ గ్రోత్ ల్యాబ్స్, రంగాల నిపుణుల సేవలు, ప్రభుత్వం-- జి ఎఫ్ ఎస్ టి. భాగస్వామ్యం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి సమగ్ర సంస్థాగత వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. డేటా ఆధారిత నిర్ణయాలు, ఫలితాలపై దృష్టి, మిషన్ మోడ్‌లో అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ఈ వ్యవస్థ దోహదపడనుంది.

2030 నాటికి పేదరిక నిర్మూలన, 2033 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ లక్ష్యాలను వేగంగా సాధించేందుకు రాష్ట్ర అభివృద్ధి దార్శనికతను కార్యాచరణలోకి తీసుకురావడమే ఈ నిర్ణయాల ప్రధాన ఉద్దేశమని సమావేశంలో స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్థిక ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.